# జనవాహిని




ప్రచురణ : తెలంగాణ | సంపుటి :8 , | సంచిక : 110 | బుధవారం 28 ఫిబ్రవరి 2023 | పేజీలు : 8 | వెల : 3/-

# మరో రెండు
## గ్యారెంటీలకు శ్రీకారం




### అమల్లోకి వచ్చిన గృహజ్యోతి
### రూ.500 కే సిలిండర్



### సచివాలయంలో లాంఛనంగా ప్రారంభించిన సిఎం
### సోనియా మాట ఇస్తే శిలాశాసనమన్న రేవంత్ రెడ్డి

కాంగ్రెస్ హామీ ఇచ్చిన మేరకు మరో గ్యారెంటీలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. మాటిస్తే కాంగ్రెస్ వెనకడుగు వేయబోదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇక సోనియాగాంధీ మాటిస్తే అది శిలాశాసనమని చెప్పారు. సెక్రటేరియట్‌లో 200 యూనిట్ల ఫ్రీ కరెంట్, రూ.500లకే గ్యాస్ సిలిండర్ పథకాలను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. ఇచ్చిన మాట ప్రకారం హామీలు అమలు చేస్తున్నామని చెప్పారు. పేదల ఇండ్లలో వెలుగులు నింపుతున్నా మన్నారు. చేవెళ్లలో లక్షమంది మహిళల ముందు రెండు గ్యారంటీలను ప్రారంభించాలను కున్నాం కానీ ..మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నిక కోడ్ వల్ల చేవేళ్లలో ప్రారంభించలేక పోయామని సిఎం అన్నారు. అందుకే సెక్రటేరియట్ లో రెండు గ్యారంటీలను ప్రారంభిస్తున్నామని చెప్పారు. పేదలకు గ్యాస్ సిలిండర్ ఇవ్వాలన్న ఆలోచన కాంగ్రెస్ దేనన్నారు. ఆనాడు దీపం పథకం కింద మహిళలకు రూ. 400 లకే కాంగ్రెస్ గ్యాస్ సిలిండర్ ఇచ్చిందన్నారు. బీజేపీ వచ్చాక గ్యాస్ సిలిండర్ ధర రూ.1200 లకు పెరిగింది.. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నా రూ. 500లకే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నామని చెప్పారు.

## తెలంగాణలో మూడు చోట్ల
# ఫార్మా విలేజెస్

### దావోస్ పర్యటనతో 40వేల కోట్ల పెట్టబడులు వచ్చాయి
### ఫార్మా కంపెనీలకు అన్ని విధాలుగా ప్రభుత్వం అండ
### బయో ఏషియా సదస్సు ప్రారంభోత్సవంలో సిఎం రేవంత్






తెలంగాణలో మూడు చోట్ల ఫార్మావిలేజెస్ ఏర్పాటు చేయబోతున్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. హెచ్ఐసీసీలో బయో ఆసియా -2024 సదస్సు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో మూడు చోట్ల ఫార్మా విలేజెస్ ఏర్పాటు చేయబోతున్నామన్నారు. దావోస్ వేదికగా 40 వేల కోట్ల పెట్టుబడులు తెలంగాణకు తీసుకొచ్చామన్నారు. జినోమ్ వ్యాలీ ఫేజ్-2ను త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. మీ కలలను సాకారం చేసేందుకు అన్ని విధాలుగా సహకరిస్తామని రేవంత్ రెడ్డి తెలిపారు.

# ఎపిలో బిజెపికి పెరిగిన ఓటు బ్యాంక్

### భవిష్యత్‌లో ఇక్కడా అధికారంలోకి వస్తాం ..
### విశాఖ పర్యటనలో కేంద్రమంత్రి రాజ్‌నాథ్

ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీకి ఓటు బ్యాంకు పెరిగిందని.. భవిష్యత్తులో ఏపీలో కూడా అధికారంలోకి వస్తామని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. మంగళవారం నాడు 'భారత్ రైజింగ్ అలైట్ మీట్' పేరుతో బీజేపీ సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో రాజ్‌నాథ్ సింగ్ పాల్గొని మాట్లాడుతూ... గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పూర్తిస్థాయిలో నెరవేర్చారని చెప్పారు. 370 యాక్ట్, ట్రిపుల్ తలాక్‌లను రద్దు చేయగలిగామని అన్నారు. ఉమ్మడి పౌరసత్వాన్ని త్వరలో తీసుకువస్తామని తెలిపారు. భారత్ బలహీనమైన దేశం కాదని.. ఒక బలమైన దేశమని చెప్పారు. 2027 నాటికి భారతదేశం ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తయారవుతుందని అన్నారు. ...(మిగతా 4లో)




## మేడారం గ్రామంలో ..
# విషాదం

### అనారోగ్యంతో పూజారి సిద్ధబోయిన దశరథం మృతి

జిల్లాలోని మేడారం సమ్మక్క, సారలమ్మ తాడ్వాయి మండలం మేడారం గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. సమ్మక్క తల్లి పూజారి సిద్దబోయిన దశరథం అనారోగ్య కారణాలతో మంగళవారం తుదిశ్వాస విడిచారు. కొద్ది రోజుల క్రితం దశరథం అన్న సిద్ధబోయిన లక్ష్మణరావు సైతం అనారోగ్య కారణాలతో మరణించారు. స్వల్ప వ్యవధిలోనే అన్నదమ్ముల మరణంతో మేడారం గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. కాగా, దశరథం మృతిపట్ల పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క సంతాపం తెలిపారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని పేర్కొన్నారు. స్వల్ప వ్యవధిలోనే సోదరులిద్దరు మృతి చెందడం బాధాకరమన్నారు.




# 1న చలో మేడిగడ్డకు
## బిఆర్ఎస్ పిలుపు

- కాళేశ్వరంపై రేవంత్ కుట్రలు బహిర్గతం చేస్తాం
- కాళేశ్వరం కొట్టుకుపోవాలన్నదే కాంగ్రెస్ నేతల ప్లాన్
- మరమ్మత్తులు చేయాల్సింది పోయి విమర్శలతో కాలయాపన
- తెలంగాణలో ఎత్తిపోతలకు తప్ప మరో మార్గం లేదు
- బిఆర్ఎస్‌ను బద్నాం చేసే క్రమంలో రైతు ప్రయోజనాలకు దెబ్బ
- మీడియా సమావేశంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

కాళేశ్వరం ప్రాజెక్టును కూల్చే కుట్ర చేస్తున్నారంటూ కాంగ్రెస్ ప్రభుత్వం పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆరోపణలు చేశారు. తమపై తప్పులు తోసే ప్రయత్నంలో భాగంగా కాళేశ్వరాన్ని తక్కువ చేసి చూపే ప్రయత్నాలు చేస్తున్నారని నిప్పులు చెరిగారు. కాళేశ్వరంలో నిజానిజాలను తెలియచేసేందుకు మార్చి1న 'ఛలో మేడిగడ్డ'కు కెటిఆర్ పిలుపునిచ్చారు. మంగళవారం నాడు మాజీమంత్రులతో కలసి తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన కేటీఆర్.. రేవంత్ సర్కార్‌పై తీవ్ర విమర్శలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన 3 బ్యారేజీలు కొట్టుకుపోవాలని ...(మిగతా 4లో)

### నేటి నుంచి ఉష్ణోగ్రతలు పెరుగుతాయి

తెలంగాణలో బుధవారం నుంచి క్రమంగా ఉష్ణోగ్రతలు పెరగనున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. రెండు నుంచి మూడు డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు పెరగనున్నట్లు తెలిపింది. మార్చి రెండో వారం నుంచి ఉష్ణోగ్రతలు మరింత పెరుగుతాయని, మరో వైపు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశమూ ఉందని వెల్లడించింది.




### జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల సమస్యపై సీఎంతో చర్చిస్తా
-ప్రొఫెసర్ కోదండరాం

- వార్త 4వ పేజీలో

# రాడిసన్ డ్రగ్స్ కేసులో కీలక పరిణామం

### తెరపైకి డైరెక్టర్ క్రిష్ జాగర్లమూడి పేరు
### సినీ సెలబ్రిటీల పాత్రపైనా పోలీసులు ఆరా



గచ్చిబౌలి రాడిసన్ హోటల్ డ్రగ్స్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో టాలీవుడ్ డైరెక్టర్ క్రిష్ జాగర్లమూడి పేరు తెరపైకి వచ్చింది. ఈ కేసుకు సంబంధించిన ఎఫ్ఐఆర్‌లో గచ్చిబౌలి పోలీసులు డైరెక్టర్ క్రిష్ పేరును చేర్చారు. క్రిష్ పేరు తెరపైకి రావడంతో మరోసారి టాలీవుడ్ ఇండస్ట్రీలో డ్రగ్స్ కలకలం మొదలైంది. మరికొందరు సినీ సెలబ్రిటీల పాత్రపైనా పోలీసులు ఆరా తీస్తున్నారు. డ్రగ్స్ పెడ్లర్ అబ్బాస్ స్టేట్‌మెంట్‌లో క్రిష్ పేరు ప్రస్తావించినట్లు పోలీసులు పేర్కొన్నారు. పార్టీ జరిగే సమయంలో వివేకానందతో పాటు.. రాడిసన్ హోటల్‌లో డైరెక్టర్ క్రిష్ ఉన్నట్లు తెలిపారు. గజ్జెల వివేక్ నిర్వహించిన పలు పార్టీలకు క్రిష్ హాజరైనట్లు పోలీసులు గుర్తించారు. దీంతో ఈ కేసులో ఆయన పేరును కూడా చేర్చారు. అయితే, ఆయన డ్రగ్స్ తీసుకున్నారా లేదా అనేది తెలియాల్సి ఉంది. హైదరాబాద్‌లోని స్టార్ హోటల్‌లో డ్రగ్స్‌తో పార్టీలు చేసుకుంటున్న రాజకీయ, వ్యాపార, సినీ పరిశ్రమతో సంబంధమున్న ముఠాను ఎస్ఓటీ పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు. సైబరాబాద్ ...(మిగతా 4లో)

## మొదటి పేజీ తరువాయి

# 1న చలో మేడిగడ్డ : బీఆర్ఎస్ పిలుపు

సీఎం రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. మేడిగడ్డకు తక్షణమే మరమ్మత్తులు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో అనేక ప్రాజెక్టులకు ఇలాంటి దుస్థితి వచ్చిందని కొన్ని రుజువులు చూపారు. కాళేశ్వరం ప్రాజెక్టుల వల్లే పాతాళ గంగ పైకి వచ్చిందని.. భూగర్భజలమట్టం పెరిగిందని అన్నారు. తెలంగాణలో ఎత్తిపోతలకు తప్ప మరోమార్గం లేదని అన్నారు. ఇందుకోసం ఎంతడబ్బయినా ఖర్చుచేసి నీరు వాడుకోవాల్సిందే అన్నారు. ప్రజల అవసరాల ముందు డబ్బు ఖర్చు లెక్క కాదన్నారు. అయితే ఈ వాస్తవాలను వక్రీకరించి కాంగ్రెస్ నేతలు ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని మండిపడ్డా. తెలంగాణకు నీరు కావాలంటే ఎత్తి పోయాల్సిందేనని కేటీఆర్ వివరించారు. తెలంగాణ రాష్ట్ర భౌగోళిక పరిస్థితి అలా ఉందని, మరో ప్రత్యామ్నాయం లేదన్నారు. ఇంజినీర్స్ చెప్పారు కాబట్టే ఎత్తి పోతలకు డిజైన్ చేశామని కేటీఆర్ వివరించారు. ఖర్చులు లాభాల లెక్కలు వేస్తే హాస్పిటల్స్, ఐఐటీలు కట్టొద్దని వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని కేటీఆర్ ఫైర్ అయ్యారు. నీళ్లు రాకుండానే తెలంగాణ భూముల ధరలు పెరిగాయా? అని ప్రశ్నించారు. అసలు పనిని తాము చేశామని.. మిగిలిపోయిన కొసరు పని చేయకుండా తమను బద్నాం చేస్తున్నారంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ నిప్పులు చెరిగారు.కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తోందని ఆరోపించిన కేటీఆర్.. మార్చ్ 1వ తేదీన 'చలో మేడిగడ్డ' కార్యక్రమానికి పిలుపునిచ్చారు. ఆ రోజున ఉదయం 8 గంటలకు 200 మందితో మేడిగడ్డకు వెళ్తామన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సహా ముఖ్య నేతలందరితో కలిసి దశల వారీగా కాళేశ్వరం ప్రాజెక్టును సందర్శిస్తామని చెప్పారు. 'ఛలో మేడిగడ్డ' కార్యక్రమానికి కాంగ్రెస్ వాళ్లు వస్తానంటే వాళ్లను కూడా తీసుకెళ్తామన్నారు. అన్ని వాస్తవాలను ప్రజలకు వివరిస్తామని కేటీఆర్ తెలిపారు. దురదృష్టవశాత్తు రెండు పిల్లర్లకు పగుళ్లు వచ్చాయని.. గతంలో కూడా ఇలాంటి ఘటనలు జరిగాయని పేర్కొన్నారు కేటీఆర్. బెంగాల్‌లో ఫరక్కా బ్యారేజ్ కూలిందని గుర్తు చేశారు. తెలంగాణలో కడెం ప్రాజెక్టు, సింగూరు, మూసి గేట్లు కొట్టుకుపోయాయని, గుండ్లవాగు ప్రాజెక్ట్ సైతం కొట్టుకు పోయిందని కేటీఆర్ పేర్కొన్నారు. గుజరాత్‌లో మచ్చు ప్రాజెక్ట్ కూలిపోతే 2వేల మంది ప్రాణాలు కోల్పోయారన్నారు. మేడిగడ్డ బ్యారేజీలో మూడు పియర్స్ కుంగితే సరి చేయొచ్చనని కేటీఆర్ చెప్పారు. మేడిగడ్డలో కాపర్ డ్యామ్ కట్టి రిపేర్ చేయొచ్చన్నారు. మేడిగడ్డపై విచారణ చేయాలని.. బాధ్యులు పై చర్యలు తీసుకోవాలని కేటీఆర్ పునరుద్ఘాటించారు. తమ మీద ఉన్న కోపాన్ని రైతులపై చూపొద్దని కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించారు. చిన్న ప్రమాదాన్ని భూతద్దంలో చూపి పొలిటికల్ మైలేజి పొందే ప్రయత్నాన్ని మానుకోవాలని హితవుచెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ పేరుతో ఇచ్చిన బిల్డప్ చాలు అని కాంగ్రెస్ ప్రభుత్వానికి కేటీఆర్ చురకలంటించారు. ముందు చేయాల్సిన పని చేయండని ప్రభుత్వ పెద్దలకు హితవుచెప్పారు. కాగ్ రిపోర్ట్ భగవద్గీత కురాన్, బైబిల్ కాదని గత కాంగ్రెస్ పాలకులే చెప్పారని పేర్కొన్నారు. చలో మేడిగడ్డ' కార్యక్రమానికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రావడం లేదని చెప్పారు. ఈ కార్యక్రమానికి అవసరమైతే అనుమతి తీసుకుంటామని చెప్పారు. తెలంగాణ భవన్ నుంచి బస్సుల్లో కాళేశ్వరం వెళ్లి.. దశలవారీగా అన్ని చోట్లకు వెళ్తామని చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా కాళేశ్వరం ప్రాజెక్ట్ సమగ్ర స్వరూపాన్ని తెలంగాణ ప్రజలతో పాటు ఆరోపణలు చేస్తున్న అధికార కాంగ్రెస్ నేతలకు చూపిస్తా మని స్పష్టం చేశారు. దశల వారీగా ప్రాజెక్టును సందర్శించి.. ప్రజలకు వాస్తవాలు తెలియజేస్తా మన్నారు. అధికార కాంగ్రెస్ మేడిగడ్డపై చేస్తున్న కుట్రను ఎండగడతామని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ హయాంలో కడెం ప్రాజెక్టు, గుండ్ల వాగు, మూసీ ప్రాజెక్ట్, సింగూర్, పులిచింతల, ప్రకాశం బ్యారేజీ వంటి అనేక ప్రాజెక్టుల్లో సమస్యలు వచ్చాయి. పాడైన బ్యారేజీలు మరమ్మతుకు ఇంజినీరింగ్ పరిష్కారాలు ఉన్నాయి. ఓ కాపర్ డ్యాం నిర్మాణం చేసి ఆ 3 పిల్లర్లకు వెంటనే మరమ్మతులు నిర్వహించవచ్చు. మరమ్మతులు ఒకవైపు నిర్వహిస్తూనే.. అందుకు బాధ్యులైన వారిపైన చర్యలు తీసుకోవాలని శాసనసభలోనే మేం చెప్పాం. రాజకీయ వైరుధ్యాలు ఎన్ని ఉన్నా రైతు ప్రయోజనాలే అందరికీ ముఖ్యంగా ఉండాలి. కాపర్ డ్యాం నిర్మాణం చేసి వెంటనే మేడిగడ్డకు మరమ్మతులు నిర్వహించండి.' అని ప్రభుత్వాన్ని కోరారు. రానున్న వర్షాకాలంలో వచ్చే వరదతో 3 బ్యారేజీలను కొట్టుకుపోయే విధంగా కాంగ్రెస్ కుట్ర చేస్తోందని మండిపడ్డారు. ఇప్పటికైనా నేతలు డ్రామాలు ఆపి పరిష్కారంపై దృష్టి సారించాలని హితవు పలికారు.

## ఎపిలో బిజెపికి పెరిగిన ఓటు బ్యాంక్

2047 నాటికి బలమైన ఆర్థిక శక్తిగా ప్రపంచంలో ఎదుగుతామని వివరించారు. బీజేపీ మతతత్వం పార్టీ కాదని లౌకిక పార్టీ అని చెప్పారు. కాంగ్రెస్ అస్థిత్వానికి, అవినీతికి అమ్మ లాంటిదని ఆరోపించారు. డిజిటల్ ఎకానమీలో భారతదేశం మొదటి స్థానంలో ఉందని అన్నారు. దేశంలో అన్ని ప్రాంతాల్లో బీజేపీకు ఓటు బ్యాంకు ఉందని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. దేశవ్యాప్తంగా ఎన్నికల సన్నాహాల నేపథ్యంలో భారత్ రైజింగ్ అలైట్ మీట్ పేరుతో బీజేపీ సమావేశాలు నిర్వహిస్తోంది. జిల్లాలో జరిగిన సమావేశంలో పురందేశ్వరి మాట్లాడుతూ.. బీజేపీ రాజకీయ పార్టీ ఇతర రాజకీయ పార్టీల కన్నా భిన్నమన్నారు. అధికారాన్ని సేవ భావం కోసం వినియోగిస్తున్నామన్నారు. వికసిత్ భారత్ 2040 ఆవిష్కరించాలని చూస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో కుటుంబ పార్టీలు ఎక్కువయ్యాయని విమర్శించారు. విశాఖ స్టీల్ ప్లాంట్, ప్రైవేటు పరం చేయడం కన్నా దాన్ని ఏ విధంగా లాభాల్లో తీసుకు రావాలో ప్రయత్నం చేస్తున్నామన్నారు. రైల్వే జోన్‌కు భూమి కేటాయించకుండా కేంద్ర అధినాయకత్వంపై నిందలు వెయ్యడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఏపీని అగ్రగామిగా నిలబెట్టేందుకు బీజేపీ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి ప్రజల అభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉందన్నారు. రాష్ట్రంలో కూడా బీజేపీని ఆశీర్వదిస్తే మంచి నిర్ణయాలు వస్తాయన్నారు. ఆంధ్రాలో ఒకసారి కేంద్రంలో మరోసారి అనేది బీజేపీ నినాదమని పురందేశ్వరి పేర్కొన్నారు.

## తెలంగాణలో మూడు చోట్ల ఫార్మా విలేజెస్

**హైదరాబాద్‌ను లైఫ్ సైన్సెస్‌కు రాజధానిగా మారుస్తామన్నారు. ఫార్మా ఉత్పత్తుల్లో 1/3 హైదరాబాద్ నుంచే వస్తున్నాయన్నారు. ఫార్మా రంగానికి హైదరాబాద్ ప్రపంచ వేదికగా ఉందని.. ప్రభుత్వం తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని రేవంత్ తెలిపారు. ఫార్మా విలేజ్‌లకు రూపకల్పన చేశామన్నారు. కరోనా ఎన్నో ఇబ్బందులను సృష్టించిందన్నారు. ఆ సమయంలో హైదరాబాద్‌లో ఉత్పత్తి అయిన కరోనా టీకాలు ప్రపంచ వ్యాప్తంగా సరాఫరా అయ్యాయన్నారు. ఫార్మా రంగానికి చెందిన ప్రతినిధులతో ఇటీవలే సమావేశమయ్యానన్నారు. ఎలాంటి సమయంలోనైనా సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని హామీ ఇస్తున్నామన్నారు. హైదరాబాద్‌లో పెట్టుబడులు పెడుతున్న ఫార్మా రంగ ప్రతినిధులకు రేవంత్ అభినందనలు తెలిపారు. ప్రతిష్టాత్మక 21వ బయో ఆసియా సదస్సుకు హైదరాబాద్ వేదిక అయిందని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. హెచ్ఐసీసీలో బయో ఆసియా-2024 సదస్సు ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. ప్రపంచ ఆర్థిక సదస్సులో తెలంగాణకు 40వేల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయన్నారు. కొత్త ప్రభుత్వంపై పెట్టుబడిదారులకు ఉన్న నమ్మకానికి ఇది నిదర్శనమన్నారు. పారిశ్రామికవేతలకు ప్రభుత్వం అన్ని రకాల ప్రోత్సాహాన్ని అందిస్తామని తెలిపారు.**

## రాడిసన్ డ్రగ్స్ కేసులో కీలక పరిణామం

కమిషనరేట్‌లో సీపీ అవినాశ్ మహంతి వెల్లడించిన వివరాల ప్రకారం.. గచ్చిబౌలిలోని ర్యాడిసన్ బ్లూ హోటల్‌లో కొకైన్‌తో డ్రగ్ పార్టీ జరుగుతున్నట్టు సమాచారం అందడంతో పోలీసులు హోటల్‌పై దాడిచేశారు. అప్పటికే ముఠా పరారు కావడంతో పార్టీ నిర్వాహకుడైన మంజీర గ్రూప్ ఆఫ్ కంపెనీస్ డైరెక్టర్ గజ్జల వివేకానంద ఇంటికి వెళ్లి సోదాలు చేశారు. అక్కడాయనకు పరీక్షలు నిర్వహించగా డ్రగ్స్ వాడినట్టు తేలడంతో అదుపులోకి తీసుకున్నారు. ఆయన ఇచ్చిన సమాచారంతో సయ్యద్ అబ్బాస్ అలీ జెఫ్రీ, నిర్భయ్, కేదార్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. పరారీలో ఉన్న మరో ఆరుగురి కోసం వేట ప్రారంభించారు. నిందితుల నుంచి కొకైన్ వాడిన కవర్లు, డ్రగ్స్‌కు ఉపయోగించిన పేపర్లు, మూడు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల సమస్యపై సీఎంతో చర్చిస్తా... ప్రొఫెసర్ కోదండరాం

హైదరాబాద్ నగరంలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చిస్తానని తెలంగాణ జన సమితి అధినేత ప్రొఫెసర్ కోదండరాం హామీ ఇచ్చారు. మంగళవారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ సర్వసభ్య సమావేశం సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ, చాలాకాలంగా జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు ఇచ్చే అంశంపై గత ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరించాయని విమర్శించారు. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టుల విషయంలో కొంత సానుకూలంగా ఉందని అన్నారు. ప్రభుత్వం నిర్వహించే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజల వద్దకు తీసుకు వెళ్లడంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో ఉందని, ముఖ్యంగా చిరకాల వాంఛ అయిన ప్రత్యేక తెలంగాణ సాధనలో కూడా జర్నలిస్టుల పాత్ర ఎంతో ఉందని అన్నారు. గత ప్రభుత్వం ఒకటి రెండు చోట్ల జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించి, తిరిగి తీసుకున్న సంఘటనలు ఉన్నాయని, అటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా సమస్య సానుకూలంగా పరిష్కారం జరిగే విధంగా త్వరలోనే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇప్పించే అంశంపై తనవంతు కృషి చేస్తానని అన్నారు. హైదరాబాద్ జిల్లా సహకార శాఖ అధికారి(డీసీఓ) డి.రమాదేవి మాట్లాడుతూ, తమ శాఖ తరఫున జర్నలిస్టులకు సంబంధించిన సమస్యల పరిష్కారం విషయంలో సంపూర్ణ సహకారం ఉంటుందని అన్నారు. 2008 లో స్థాపించిన ఈ సొసైటీ లోని సభ్యులందరూ బాధ్యతగా ఉండాలని, సొసైటీ బైలా చట్టం ప్రకారం నడుచుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో తెలంగాణ జన సమితి నగర అధ్యక్షుడు నర్సయ్య, సొసైటీ కార్యదర్శి బొల్లం శ్రీనివాస్, కోశాధికారి పిల్లి రాంచందర్, కార్యవర్గ సభ్యులు యర్రమిల్లి రామారావు, భాస్కర్ రెడ్డి, వీరేశం, సీనియర్ జర్నలిస్టులు పులిపలుపుల ఆనందం, షోయబుల్లాఖాన్, బీఆర్ కే మూర్తి,తదితరులు పాల్గొన్నారు.

# పంటలు నష్టపోతున్న రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి : ఎండి.జహంగీర్

భూగర్భ జలాలు అడుగంటి పంటలు ఎండిపోయి నష్టపోయిన రైతులందరిని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ డిమాండ్ చేశారు.మంగళవారం మండల కేంద్రంలోని సిపిఎం మండల కార్యాలయంలో మద్దెల రాజయ్య అధ్యక్షతన నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో జహంగీర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఇటీవల కాలంలో బునాది గాని కాల్వలో నీరు లేకపోవడం వల్ల దానిపై ఆధారపడ్డ సుమారు 10 గ్రామాల్లో వరి పంటను సాగు చేస్తున్న రైతులు నీరు లేక భూగర్భ జలాలు అడుగంటి పంటలు ఎండిపోయి నష్టపోతున్న రైతులందరిని ప్రభుత్వం ఆదుకోవాలని మరొకవైపున నీరు సక్రమంగా లేకపోవడంతో మోటార్లు కాలిపోతున్నాయని ప్రభుత్వం వెంటనే పంట నష్టపోయిన రైతులందరిని గుర్తించి ఎకరానికి 20 వేల రూపాయలు ఇచ్చి ఆదుకోవాలని సిపిఎం జిల్లా




కార్యదర్శి జహంగీర్ డిమాండ్ చేశారు.బీబీనగర్ మక్తఅనంతారం గ్రామం వద్ద మూసి నీటిని బునాది గాని కాల్వలోకి మళ్లించి పొట్ట దశలో ఉన్న పంటలను కాపాడాలని కరెంటు కోతలు లేకుండా 9 గంటల కరెంటును ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఫిబ్రవరిలోనే నీటి ఎద్దడి ఈరకంగా ఉందని మార్చి ఏప్రిల్ లో మరింత ఎక్కువ అవుతుందని ప్రభుత్వం ముందు జాగ్రత్త చర్యలు తీసుకొని రైతాంగానికి సాగునీటితో పాటు ప్రజలకు తాగునీరు అందించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో దేశాన్ని దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా కార్పొరేట్ సంస్థలకు అమ్మకానికి పెడుతున్న మోడీ బిజెపి ప్రభుత్వాన్ని ఓడించాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహా,బట్టుపల్లి అనురాధ,సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు,మండల కార్యదర్శి సిర్పంగి స్వామి,మండల కార్యదర్శివర్గ సభ్యులు చీర్క శ్రీశైలం రెడ్డి,తుర్కపల్లి సురేందర్, కల్యారి రామచందర్,గణపతి రెడ్డి,మండల కమిటీ సభ్యులు కొండే కిష్టయ్య, మొగిలిపాక గోపాల్, గాజుల ఆంజనేయులు, వాకిటి వెంకటరెడ్డి,కందడి సత్తిరెడ్డి, ఏలే కృష్ణ, కల్యారి ముత్యాలు, కర్ణకంటి యాదయ్య,బుగ్గ చంద్రమౌళి,దుబ్బ లింగం, కవిడే సురేష్, భీమనబోయిన జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నియోజకవర్గ అధ్యక్షులుగా స్వామిదాస్



షాద్ నగర్ నియోజకవర్గ పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులుగా రెవరెండ్ పి స్వామిదాస్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం షాద్ నగర్ పట్టణంలో జరిగిన పాస్టర్ల సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఉపాధ్యక్షులుగా యు తిమోతి, ప్రధాన కార్యదర్శిగా ఎస్ నవీన్ పాల్,కోశాధికారిగా యం. జోసెఫ్ ఫ్రాంక్లిన్ లను ఎన్నుకున్నారు.అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు స్వామిదాస్ మాట్లాడుతూ నా పై నమ్మకంతో నియోజకవర్గ అధ్యక్షుడి ఎన్నుకున్నందుకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.నియోజకవర్గంలో పాస్టర్లకు ఎలాంటి సమస్యలు వచ్చిన ముందుండి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జోసెఫ్ అంజన్న, రెవరెండ్ దానియేలు, అభిషేక్, రవి, ఆశీర్వాదం పాల్గొన్నారు.

## పిన్నాయిపాలెం పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

:

సూర్యాపేట మండల పరిధిలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల పిన్నాయిపాలెం నందు స్వపరిపాలన దినోత్సవాన్ని విద్యార్థినీ విద్యార్థులు పాఠశాల సిబ్బంది కలిసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భముగా వి ఉపాధ్యాయులు, ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధుల పాత్రలలో విద్యార్థులు ఎంతో చాకచక్యాన్ని,చురుకుదనాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సన్నిల అంజయ్య మాట్లాడుతూవిద్యార్థినీ విద్యార్థులు నిర్వర్తించిన బాధ్యతల ప్రకారంగానే భవిష్యత్తులో మీ కలల్ని సాకారం చేసుకోవాలనిఅన్నారు .విద్యార్థులు చిన్ననాటి నుండే ఉన్నతమైన లక్ష్యాలను ఎంచుకొని ఆ లక్ష్యాలను సాధించడానికి కృషి చేయాలన్నారు. బాల్యం నుండి విద్యార్థులు కష్టపడి ఒక ప్రణాళికను ఏర్పరచుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వాంకుడోత్ వెంకన్న ఉపాధ్యాయులు కస్తూరి కిషన్ ప్రసాద్,బాలె ఆనంద్, బామ్లు భార్గవి బాయి,రెబ్బ మాధురీ, భవాని, చింత మధు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



కాలనీల లో నెలకొన్న స్థానిక సమ స్యల పరిష్కారానికి కృషి చేస్తానని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మంగళ వారం గౌతంనగర్ డివిజన్ పరిధిలోని గౌతంనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియే షన్ వాసులు, క్యాంపు కార్యాలయంలో మల్కాజి గిరి ఎమ్మెల్యేను కలిసి, తమ కాలనీలోని సమస్యలను పరిష్కరించా లని కోరుతూ వినతి పత్రం సమర్పిం చారు. త్రాగునీరు, విద్యుత్ స్తంభాలు, పారిశుద్యం, స్పీడ్ బ్రేకర్స్, ట్రాఫిక్, బస్ సౌకర్యం, రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం, స్పోర్ట్స్ మెటీరియల్స్ ఏర్పాటు చేయా లని కోరారు.వీరి వినతికి ఎమ్మెల్యే, సాను కూలంగా స్పందించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ.. కాలనీ వాసులు తనకు చెప్పిన సమ స్యల పరిష్కారానికి అవసరమైన చర్య లు తీసుకుంటానని హామీనిచ్చారు.ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు కిరణ్ పట్నాయక్, నరసింహారావు, వసంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సామాన్య మహిళలా అక్షతా మూర్తి

### భద్రత లేకుండా బెంగుళూరులో పర్యటన

: ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి కుటుంబం బెంగళూరు వీధుల్లో పర్యటించింది. ఆయన తన సతీమణి సుధామూర్తి, కుమార్తె, యూకే ప్రథమ మహిళ అక్షతా మూర్తి, మనవరాళ్లతో కలిసి రాఘవేంద్ర మఠ్‌కు వెళ్లారు. సామాన్య ప్రజల వలే రోడ్డుపై దుకాణాల వెంట తిరుగుతూ మార్కెట్లోకి కొత్తగా వచ్చిన పుస్తకాలను పరిశీలించారు. ఆ సమయంలో వారి దగ్గర్లో ఎలాంటి భద్రతా లేకపోవడం గమనార్హం. ఇప్పుడు దీనికి సంబంధించిన దృశ్యాలు నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. బ్రిటన్ ప్రధాని రుషి సునాక్ భార్య అక్షతా మూర్తి అన్న సంగతి తెలిసందే. ఆమె కూడా సామాన్యురాలిలా తిరుగాడారు. ఈ వీడియో సరిగ్గా ఎప్పుడు తీశారో స్పష్టత లేనప్పటికీ.. వారి నిరాడంబరతకు మరోసారి ప్రశంసలు కురుస్తున్నాయి. ఇటీవల ఇలాంటి దృశ్యమే ఒకటి వెలుగులోకి వచ్చింది. బెంగళూరులోని ఒక పాపులర్ ప్లేస్‌లో ఐస్‌క్రీమ్‌ను ఆస్వాదిస్తూ ఈ తండ్రీకుమార్తె కనిపించారు. నవ్వుతూ ఫొటోలకు పోజులిచ్చారు. అలాగే ఇటీవల అక్షత ఒక పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. 'యాన్ అన్‌కామన్ లవ్: ది ఎర్లీ లైఫ్ ఆఫ్ సుధా అండ్ నారాయణ మూర్తి' పేరిట చిత్రా బెనర్జీ అనే రచయిత ఆ పుస్తకాన్ని రచించారు. గత ఏడాది జరిగిన జీ20 శిఖరాగ్రసదస్సులో భాగంగా తన భర్త, యూకే పీఎం రిషి సునాక్‌తో కలిసి అక్షత మనదేశంలో పర్యటించిన సంగతి తెలిసిందే.

## జి హెచ్ ఎం సి అధికారులతో కలిసి పలు కాలనీలలో పర్యటించిన : కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్....



పటాన్చెరు ఫిబ్రవరి 27 (జనవాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్)

పటాన్చెరు డివిజన్ పరిధిలోని ముదిరాజ్ బస్తి మరియు జేపీ కాలనీలలో ఈరోజు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పర్యటించడం జరిగింది.ఈ సందర్భంగా నూతన డ్రైనేజీ నిర్మాణ పనుల కొరకు స్థల పరిశీలన చేయడం జరిగింది.త్వరలోనే అంతర్గత డ్రైనేజీ వ్యవస్థను నిర్మాణం చేపడతామని ఈ సందర్భంగా కార్పొరేటర్ తెలియజేయడం జరిగింది.

## మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన శ్రీనివాస్



సంగారెడ్డి ఫిబ్రవరి 27 (జన వాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్)

గురుకుల బోర్డు విడుదల చేసిన ఫలితాల్లో సంగారెడ్డి జిల్లా, కల్హేర్ మండలం ఇంద్రానగర్, తండాకు చెందిన మెగావత్ బిర్యా నాయక్, కుమారుడు, నిరుపేద కుటుంబానికి చెందిన,మెగావత్ శ్రీనివాస్, ప్రస్తుతం మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల కాలేజీలో గెస్ట్ లెక్చరర్ గా చేస్తూనే గురుకుల బోర్డు నిర్వహించిన పరీక్షల్లో మూడు ప్రభుత్వ ఉద్యోగాలకు ,టీజీటి, పిజిటి, మరియు జూనియర్ లెక్చరర్ గా ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికయ్యారు.వారి తల్లిదండ్రులు, గ్రామస్తులు గెస్ట్ టీచర్స్, లెక్చరర్లు శ్రీనివాస్ కు అభినందనలు తెలిపారు.శ్రమకు తగ్గ ఫలితం అందిందని శ్రీనివాస్ సంతోషం వ్యక్తం చేశారు.

## చాపిరేవుల చెక్ పోస్ట్ ను ఆకస్మిక తనిఖీ చేసిన నంద్యాల జిల్లా ఎస్పీ.



నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 27. జనవాహిణి న్యూస్.

నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి ఐపీఎస్ గారు చాపిరేవుల వద్ద గల చెక్ పోస్ట్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం సిబ్బందికి సూచనలు చేస్తూ ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని రాబోవు ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని డబ్బు,మద్యం మరి ఇతర నిషేధిత వస్తువులు అక్రమ రవాణా జరగకుండా ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని,ఏదైనా సంఘటన జరిగినప్పుడు వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి జె.వి సంతోష్ పాల్గొన్నారు.

## అజ్ఞాత వ్యక్తి మృతి దేహం లభ్యం



పటాన్చెరు ఫిబ్రవరి 27 (జనవాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్) -బీ ఐడియా బొల్లారం పోలీస్ స్టేషన్ పరిధిలో నీ మాధారం గ్రామ శివార్లలో ఒక అజ్ఞాత వ్యక్తి మృతదేహం (హత్య) వయస్సు సుమారు 30-35 సంవత్సరాలు, నుదిటి %ఽ% ముఖంపై రక్తస్రావమైన గాయాలు, పొత్తికడుపుపై ?? గాయాలు కలవు మీ పరిధిలో ఏవైనా మిస్సింగ్ కేసులు ఉంటే మరియు పైన ఉన్న వ్యక్తిని గుర్తుపట్టి తెలియజేయగలరు అని జిన్నారం ఎస్ఐ సమాచారాన్ని అందివ్వడం జరిగింది.

# దేశవ్యాప్తంగా 704 పథకాలు అందిస్తున్న ఘనత ప్రధాని నరేంద్ర మోడీకి దక్కుతుంది.

- వైసిపి ప్రభుత్వంలోని నవరత్నాలకు చిల్లులు పడ్డాయి.
- కరోనా విపత్తులో 220 దేశాలకు వ్యాక్సిన్ ఇచ్చిన ఘనత బీజేపీ కి దక్కుతుంది.
- రాష్ట్రంలో బీజేపీ నీ ఆదరించండి...అభివృద్ధి చేసి చూపిస్తాం.



నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 27. జనవాహిణి న్యూస్. దేశవ్యాప్తంగా ప్రజల కోసం 704 పథకాలు అందిస్తున్న ఘనత ప్రధాని నరేంద్ర మోడీకి దక్కుతుంది అని నంద్యాల బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మధు పేర్కొన్నారు. ప్రజా పోరు యాత్రలో భాగంగా నంద్యాల పట్టణంలోని మసీదు సెంటర్,విసి కాలనీ,పెద్దచర్చి,ఎం.ఎస్.నగర్,మూల సాగరం,గౌసియా నగర్ ప్రాంతాల్లో యాత్ర నిర్వహించారు. కాలనీకి చేరుకోగానే మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని పూల వర్షం కురిపించారు. టపాకాయలు పేల్చి బీజేపీ నాయకులకు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రజల కోసం 704 పథకాలు అందిస్తున్న ఘనత ప్రధాని నరేంద్ర మోడీకి దక్కుతుందని అన్నారు. ప్రధానమంత్రి మోడీ అధికారంలోకి వచ్చాక రాష్ట్ర ప్రభుత్వానికి దాదాపు 10లక్షల కోట్లు అభివృద్ధికి ఇచ్చారని పేర్కొన్నారు. మహిళలు ఇబ్బందులు పడకుండా ఉచిత గ్యాస్ కనెక్షన్లు,మరుగుదొడ్లు ఏర్పాటయ్యాయి అన్నారు. రెండురోజుల క్రితం దేశవ్యాప్తంగా 41వేల కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులు,1500 రోడ్ ఓవర్ బ్రిడ్జి లు వర్చువల్ గా ప్రధాని ప్రారంభించారని అన్నారు. రాష్ట్రంలో రైల్వే స్టేషన్లు కొన్ని రూపురేఖలు మారిపోయాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నవరత్నాలు చిల్లులు పడ్డాయని అన్నారు. జగన్ ప్రభుత్వంలో బీజేపీ ప్రభుత్వ పథకాలకు రంగులు,స్టిక్కర్లు వేసి పబ్బం గడుపుతున్నారని అన్నారు. కరోనా విపత్తులో 220 దేశాలకు వ్యాక్సిన్ అందించి ఎందరో ప్రాణాలు కాపాడారన్నరు. జగన్ ప్రభుత్వంలో కరోనా సోకిన వారికి వ్యాక్సిన్ అందించకుండా పారాసిటమల్ టాబ్లెట్ వేసుకుంటే తగ్గిపోతుందని చెప్పిన ప్రభుత్వం వైసిపి ప్రభుత్వమని ఎద్దేవా చేశారు. కేంద్ర నిధులకు సోకులు చేయడంతో హైకోర్టు తో చివాట్లు తిన్నారని పేర్కొన్నారు. అవినీతి,అరాచకాలు, భూకబ్జా లకు కేరాఫ్ అడ్రస్ గా వైసిపి ప్రభుత్వం మారిందన్నారు. వైసిపి ప్రభుత్వంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి నిల్,ఉద్యోగాలు నిల్,జాబ్ క్యాలెండర్ నిల్,పరిశ్రమలు నిల్, ఉన్న పరిశ్రమలు పక్క రాష్ట్రాలకు తరలిపోతున్నాయని పేర్కొన్నారు. అవసాన దశలో ఉన్న రాష్ట్రాన్ని కాపాడాలని ప్రధాని నరేంద్ర మోడీ ప్రత్యేక దృష్టి సారించారని పేర్కొన్నారు. శిల్పా కుటుంబం వ్యాపారం పేరుతో వచ్చి ప్రజలకు మాయమాటలు చెప్పి వడ్డీ లేని రుణాలు ఆశ చూపించి అధికారంలోకి వచ్చారని ఆరోపించారు. దోమల నివారణ చేయించాలని అసమర్థ ఎమ్మెల్యే శిల్పా అన్నారు. ఏ వార్డులో ఏమున్నది గర్వకారణం అన్న చందంగా రోడ్లు లేవు,కాల్వలు లేవు,చెట్టపై పన్ను వసూలు చేసే చెత్త ప్రభుత్వం అన్నారు. ఈ ప్రాంతంలో వైసిపి అభ్యర్థి గెలవకపోవడంతో ఒక్క రూపాయి అభివృద్ధికి నిధులు మంజూరు చేయలేదన్నారు. శిల్పా కు అనుకూలమైన వార్డుల్లో అభివృద్ధి జరుగుతుందని అన్నారు. శిల్పా అరాచకాలు రోజు,రోజు వెలుగులోకి వస్తున్న విషయం ప్రజలకు తెలుసన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వాన్ని ఆదరిస్తున్నారని,రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వాన్ని ఆదరిస్తే అభివృద్ధి ఉరకలు వేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నిమ్మకాయల సుధాకర్,హసీనా,చెన్నమ్మ,ఉపేంద్ర నాథ్ రెడ్డి,లక్ష్మిరెడ్డి,చంద్రశేఖర్,బసవరాజ్,ఈశ్వర్,కృష్ణా రెడ్డి,స్వాతి,బలరాం తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుడి జ్ఞాపకార్థం పేద విద్యార్థులకు పలకలు పంచిన తోటి స్నేహితులు

జనవాహిని న్యూస్ (ప్రతినిధి) ఫిబ్రవరి 27

మహబూబ్నగర్ జిల్లాలోనిమహమ్మదాబాద్ మండల కేంద్రానికి చెందిన నీరటి మహేష్ 27-02-2021 రోజు ప్రమాదవశాత్తు బైకు యాక్సిడెంట్లో చనిపోవడంతో అతని స్నేహితులు ప్రతి సంవత్సరం అతని వర్ధంతి రోజున మహేష్ జ్ఞాపకార్థం కోసం ఏదో ఒక కార్యక్రమం నిర్వహిస్తారు. అలాగే ఈసారి కూడా మహేష్ వర్ధంతి రోజు కావున మండల కేంద్రంలో ఉన్నటువంటి అన్ని అంగన్వాడి సెంటర్లలో పేద విద్యార్థులకు దాదాపు 100 మందికి పలుకలు పంచారు. అనంతరం స్నేహితుని సమాధి దగ్గరికి వెళ్లి పూలమాల వేసి నివాళులర్పించారు. నువ్వు లేని లోటు మాకు ఎవరు తీర్చలేరని మాతో లేకుండా పోయిన మా మంచి మిత్రుని కోల్పోయామని భావోద్వేగంతో అతని పేరుపై ఇట్టి కార్యక్రమం నీ చేస్తూ పాల్గొన్న స్నేహితులు ఊరటి శివకుమార్, రాజశేఖర్,చందు గౌడ్, కుమార్ యాదవ్, బస్వంత్, బ్యాతర మోని శ్రీను,గూళ్ళ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఎల్లమ్మ తల్లి జాతర ఉత్సవంలో పాల్గొన్న: కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్





పటాన్చెరు ఫిబ్రవరి 27 (జన వాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్)

ఎల్లమ్మ తల్లి దయతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నీలం మధు ముదిరాజ్ అన్నారు.పటాన్చెరు మండలం క్యాసారం గ్రామంలో ఎల్లమ్మ తల్లి జాతరలో ఆయన పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. దర్శనానంతరం మాట్లాడుతూ గ్రామాల్లో నిర్వహించే ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ప్రజల మధ్య స్నేహపూర్వక వాతావరణం నెలకొంటుందన్నారు.ప్రతి ఒక్కరు మన సాంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షిస్తూ భక్తి భావాన్ని అలవర్చుకోవాలని కోరారు. అమ్మవారి కృపాకటాక్షాలతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు,ఈ కార్యక్రమంలో మల్లేశం గౌడ్, రాజు గౌడ్, యాదయ్య, నరేష్ యాదవ్,సుధాకర్,యాదయ్య, లక్ష్మణ్,యాదగిరి,కుమార్, శ్రీనివాస్,గణేష్,మహేష్, జాతర నిర్వాహకులు, గ్రామ పెద్దలు, ప్రజలు,ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ ప్రజాహిత యాత్రలో ఉద్రిక్తత

**అడ్డుకున్న కాంగ్రెస్ శ్రేణులు నాయకులు బంక చందు**

**బండి సంజయ్ బస్స చేసిన ప్రాంతాన్ని ముట్టడికి ప్రయత్నించిన కాంగ్రెస్ కార్యకర్తలు అరెస్ట్**

**మంత్రి పొన్నం ప్రభాకర్ పై మాట్లాడిన అనుచిత వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ శ్రేణుల డిమాండ్**

**ప్రజాహిత యాత్రకు ఎవరు వెళ్లకుండా బిజెపి శ్రేయాలను అడ్డుకున్న పోలీసులు**





(జనవహిణి బ్యూరో భానుబాబు)

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నిన్నటి రోజు కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం లో కరీంనగర్ ఎంపీ బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ మంత్రి పొన్నం ప్రభాకర్ పట్ల చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా కాంగ్రెస్ నాయకులు బండి ప్రజాహిత యాత్రను అడ్డుకొనేందుకు గ్రామ గ్రామాన నిరసన కార్యక్రమాలు చేపట్టారు కార్యక్రమంలో భాగంగా చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామ శివారులో మరియు హుస్నాబాద్ మండలం రాముల పల్లె గ్రామ శివారులో బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేసి రోడ్డుపై రాస్తారోకో చేపట్టారు. రాస్తారోకో చేస్తున్న కాంగ్రెస్ నాయకులను పోలీసులు అరెస్టు చేసి చిగురుమామిడి పోలీస్ స్టేషన్ కి తరలించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మీడియాతో మాట్లాడుతూ బండి సంజయ్ పొన్న%శీ% ప్రభాకర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని వెంటనే తను మాట్లాడిన మాటలను వెనక్కి తీసుకొని బే షరతుగా క్షమాపణ చెప్పాలని లేని పక్షంలో తన యాత్రను ఎక్కడికి అక్కడ అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహిళ కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీని కలిసిన మైత్రి ఫౌండేషన్ చైర్మన్ చెన్నం శెట్టి ఉదయ్ కుమార్



పటాన్చెరు ఫిబ్రవరి 27 (జన వాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్)

గుమ్మడిదల మండల కేంద్రానికి చెందిన మైత్రి ఫౌండేషన్ చైర్మన్ చెన్నంశెట్టి ఉదయ్ కుమార్ మంగళవారం సంగారెడ్డి జిల్లా ఎస్పీ రూపేష్ ని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని ప్రజలకు తమ ఫౌండేషన్ ద్వారా అందిస్తున్న సేవా కార్యక్రమాలను వివరించారు. అలాగే భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పర్మిషన్ గోరంత (ఇసుక) తోవ్వేది కొండంత



జనవాహిని న్యూస్ (ప్రతినిధి )ఫిబ్రవరి 27

మహబూబ్నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండల కేంద్రంలోని కొన్ని కాలనీలకు సిసి రోడ్లు మంజూరు కావడంతో మండల ఎమ్మార్వో స్థానిక ప్రజా నాయకులకు ఇసుక పర్మిషన్ ఇవ్వగా అందులో రిజిస్ట్రేషన్ లేని ట్రాక్టర్లు ట్రాక్టర్ ఇంజన్ ఒకటి ఉంటే ట్రాలీ మరొకటి ఇవే కాక పర్మిషన్ ఉన్న దగ్గర కాకుండా చుట్టుపక్కల బ్లాక్ లో ఇసుక అమ్ముకోవడం ప్రభుత్వ ఉద్యోగుల నిర్లక్ష్యానికి నిలువెత్తు రూపం అని స్థానిక ప్రజలు చెబుతున్నారు అయితే ట్రాక్టర్లు నడిపే వారికి కూడా ఎటువంటి లైసెన్సులు లేకుండా ఇష్టానుసారంగా ట్రాక్టర్లను తోలుతున్నారు ఎవరికైనా ప్రమాదము జరిగితే ఎవరని అడగాలని బాధ్యత ఎవరిది అని అధికారులు అన్ని విధాలుగా సరైన పత్రాలు చూసి ఇసుక మంజూరుకు అనుమతి ఇవ్వగలరని చుట్టుపక్కల గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# ఎల్ఆర్ఎస్ రెగ్యులరైజ్ ను...పాత జీవో ప్రకారం అమలు చేయాలి

**- కరీంనగర్ మాజీ పార్లమెంటు సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్**



కరీంనగర్:(జనవహిణి బ్యూరో భానుబాబు)

గత కేసీఆర్ ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ పై జీవో తీసుకొస్తే అప్పుడు రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి లు రాద్ధాంతం చేశారు

- ??గత ప్రభుత్వం 31 ఆగస్టు 2020లో తీసుకొచ్చిన జీవో ను ఇప్పుడు కాంగ్రెస్ సర్కారు అమలు చేస్తోందిసిరిసిల్ల తెలంగాణ భవన్ లో మీడియా సమావేశం కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పేది ఒకటి..చేసేది ఇంకొకటి ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకుని పదేళ్ళలో సీఎంగా కేసీఆర్ గారు సాహసోపేత నిర్ణయాలు తీసుకున్నారు???8వేల కోట్ల ఆదాయం వస్తోందని ప్రభుత్వం ఇప్పుడు ఎల్ఆర్ఎస్ అంశాన్ని తెరపైకి తెస్తుందికాంగ్రెస్ ప్రభుత్వం చెప్పేది ఒకటి...ఇప్పుడు చేసేది ఇంకొకటని...అధికారంలోకి రాక ముందు రేవంత్ రెడ్డి,ఉత్తమ్ కుమార్ రెడ్డి లు గత ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ జీవో తీసుకొస్తే రాద్ధాంతం చేశారని...ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మళ్లీ ఎల్ఆర్ఎస్ అంశాన్ని తెరపైకి తెచ్చారని, కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్ లో మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం సీఎంగా



కేసీఆర్ గఉన్న సందర్భంగా 31 ఆగస్టు 2020న ఎల్ఆర్ఎస్. జీవో తీసుకురావడం జరిగిందని, ఆ జీవో ను ఇప్పుడు కాంగ్రెస్. ప్రభుత్వం అమలు చేయడానికి సిద్ధం అవుతుందని పేర్కొన్నారు. ఎల్ఆర్ఎస్ ద్వారా మున్సిపాలిటీలు, కార్పొరేషన్స్, గ్రామాల్లో లే అవుట్ లేని భూములను రెగ్యులరైజ్ చేసుకోవడానికి 25.44 లక్షల మంది దరఖాస్తులు చేశారు. కొందరు కోర్టుకు వెళ్లి స్టే తీసుకురావడంతో , 25 శాతం మంది దరఖాస్తుదారులు హైకోర్టు సూచనలకు అనుగుణంగా రిస్క్ తీసుకుని రెగ్యులరైజ్ చేసుకున్నారని పేర్కొన్నారు. ఆ సమయంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర పదజాలంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం పై విమర్శలు చేశారని. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఉచితంగా రెగ్యులరైజ్ చేస్తామని మాట్లాడినారు.ఇప్పుడు 8000ల కోట్ల ఆదాయం వస్తోందని..దానినే కంటిన్యూ చేస్తున్నారు..కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పేది ఒకటి..చేసేది ఇంకొకటి అని అన్నారు. ఇచ్చిన మాట మీద కాంగ్రెస్ ప్రభుత్వం నిలబడటం లేదన్నారు.ఆనాడు సీఎంగా పదేళ్ళలో కేసీఆర్ గారు పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఈ ఎల్ఆర్ఎస్ జీవో తెచ్చారని తెలిపారు.పాత జీవో ప్రకారమే భూములను రెగ్యులరైజ్ చేయాలని పేర్కొన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి సీఎం కేసీఆర్ గారి ప్రభుత్వం తీసుకొచ్చిన ఎల్ఆర్ఎస్ జీఓ ను వచ్చే నెల చివరి వరకు పొడగిస్తున్నారని...రెగ్యులరైజ్ పేరుతో పేద ప్రజల దగ్గర డబ్బులు వసూలు చేయొద్దు... మీరు ఇచ్చిన హామీని అమలు చేయాలి... లేకుంటే మాట్లాడింది తప్పని ఒప్పుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ గారు, మాజీ టెక్స్ టైల్ కార్పొరేషన్ ఛైర్మన్ గూడూరి ప్రవీణ్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనివాస్, కౌన్సిలర్ రాజిరెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నర్సింహా రావు, రామ్మోహన్, రవి, జక్కుల నాగరాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# నూతనంగా నిర్మిస్తున్న శివాలయ నిర్మాణం కోసం 50 వేల రూపాయల విరాళం



పటాన్చెరు ఫిబ్రవరి 27 (జనవాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్)

సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న శివాలయ ఆలయానికి తమ వంతు సహాయంగా భక్తిశ్రద్ధతో ముందుకొచ్చి హిందుత్వాన్ని చాటుతో వంగేటి రాజిరెడ్డి వంగేటి ప్రతాపరెడ్డి 50 వేల రూపాయలు ఆలయ కమిటీ చైర్మన్ అంతి రెడ్డి గారి శ్రీనివాస్ రెడ్డి కి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో శివ స్వాములు శ్రీకాంత్ పని భూషణ్ రాజు గౌడ్ గ్రామస్తులు రాజేందర్ రెడ్డి బ్రహ్మం దర్ ముదిరాజ్ పల్నాటి భాస్కర్ గోపి గౌడ్ మహేందర్ గౌడ్ నీలం నర్సింలు తదితరులు పాల్గొన్నారు ఆలయ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ నూతన శివాలయానికి విరాళం అందజేసిన ప్రతాప్ రెడ్డి రాజిరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ ఎల్లవేళలా ఆ భగవంతుని కృప ఉండాలని ఆశిస్తున్నానని ఆయన అన్నారు.

# శ్రీశైలం బ్రహ్మోత్సవాలకు ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డికి ఆహ్వానం.

నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 27. జనవాహిణి న్యూస్.శ్రీశైలంలో శివరాత్రి సందర్భంగా జరగనున్న బ్రహ్మోత్సవాలకు రావలసిందిగా ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డిని ఆహ్వానించారు. నంద్యాలలోని ఎంపీ కార్యాలయంలో శ్రీశైలం ఏఈఓ హరిదాస్ నేతృత్వంలో ఆలయ అర్చకులు కలిసి సంప్రదాయ బద్ధంగా ఆహ్వానం పలికారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా మార్చి 5న స్వామి వారికి,అమ్మ వారికి ప్రభుత్వం తరుపున పట్టు వస్త్రాలు సమర్పించే కార్యక్రమానికి,అలాగే 8న మహాశివరాత్రి పర్వదినాన పాగాలంకరణ మహో త్సవం లోనూ ముఖ్య అతిథిగా పాల్గొన వలసిందిగా కోరారు. ఈ సందర్భంగా వేద పండితులైన అర్చకులు ఎంపీ పోచా కు ఆశీర్వచనం అందించారు.



# నంద్యాల ఐఎంఏ మిషన్ పింక్ హెల్త్ ఆధ్వర్యంలో ఆరోగ్య అవగాహన సదస్సు






నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 27. జనవాహిణి న్యూస్. నంద్యాల ఐఎంఏ మిషన్ పింక్ హెల్త్ విభాగం ఆధ్వర్యంలో నెరవాడ దగ్గర ఉన్న గిరిజన బాలికల పాఠశాల వసతి గృహంలో కౌమార బాలికల ఆరోగ్య అవగాహన సదస్సు నిర్వహించారు. నంద్యాల ఐఎంఏ మిషన్ పింక్ హెల్త్ విభాగం అధ్యక్షురాలు డాక్టర్ నెరవాటి అరుణకుమారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐఎంఏ మహిళా విభాగం కార్యదర్శి,నంద్యాల ఐఎంఏ అధ్యక్షురాలు డాక్టర్ వసుధ రాణి,రాష్ట్ర మిషన్ పింక్ హెల్త్ కార్యదర్శి డాక్టర్ లక్ష్మీ సౌజన్య,నంద్యాల మిషన్ పింక్ హెల్త్ విభాగం గౌరవ అధ్యక్షురాలు డాక్టర్ నాగమణి ముఖ్య అతిథులుగా పాల్గొని సదస్సు ప్రారంభించారు. ఈ సదస్సులో ప్రముఖ మానసిక వైద్య నిపుణురాలు డాక్టర్ ఆరిఫా బాను కౌమార బాలికలలో వచ్చే మానసిక సమస్యలు,యుక్త వయసులో కలిగే ఆకర్షణల విషయంలో తగు జాగ్రత్తల గురించి వివరించారు. ఆత్మవిశ్వాసంతో మానసిక ఒత్తిడి అధికమించి పరీక్షలలో ఏ విధంగా రాణించాలో వివరించారు. ఆత్మ న్యూనతకు లోను కారాదని అన్నారు. పోషకాహార నిపుణురాలు తేజస్విని పోషకాహార విలువల ప్రాధాన్యత,రక్తహీనత వంటి విషయాల గురించి వివరించారు. డాక్టర్ వసుధ,డాక్టర్ లక్ష్మీ సౌజన్య,డాక్టర్ అరుణకుమారి మాట్లాడుతూ మిషన్ పింక్ హెల్త్ విభాగం ప్రత్యేకించి కౌమార బాలికల ఆరోగ్య పరిరక్షణ ధ్యేయంగా పనిచేస్తున్నదని వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళా వైద్యులు డాక్టర్ నాగ మణి,డాక్టర్ సరిత,డాక్టర్ సుసుమా,డాక్టర్ నాగరేఖ,అధిక సంఖ్యలో పాఠశాల బాలికలు పాల్గొన్నారు.

## నారా చంద్రబాబు గారిని నంద్యాలలో అక్రమ అరెస్టు చేయడాన్ని జీర్ణించుకోలేక మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎన్ఎండి ఫరూక్.



నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 27. జనవాహిణి న్యూస్.

తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు గారిని నంద్యాలలో అక్రమ అరెస్టు చేయడాన్ని జీర్ణించుకోలేక మృతి చెందిన ఇద్దరి కుటుంబాలను పరామర్శించిన టీడీపీ నంద్యాల అసెంబ్లీ అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్. ఈ సందర్భంగా ఫరూక్ మాట్లాడుతూ విసి కాలనీకి చెందిన గాజుల అబ్దుల్ రహీం,టేక్కే ప్రాంతానికి చెందిన వేముల పాడు గురవరాజు మృతి చెందడం చాలా బాధాకరమని వారి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి కుటుంబాలకు పరామర్శించడం జరిగిందన్నారు. వారికి తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఇప్పటికే ఒక్కో కుటుంబానికి మూడు లక్షల చొప్పున వారి బ్యాంక్ ఖాతాల్లో జమ చేయడం జరిగిందని త్వరలో నారా భువనేశ్వరి వారి ఇళ్లకు వచ్చి పరమర్శిస్తారని తెలిపారు.

## మున్సిపల్ కలుషిత వాటర్ తాగి హాస్పిటల్లో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించిన నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్.



నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 27. జనవాహిణి న్యూస్.

నూనెపల్లెకు చెందిన రామకృష్ణ,నాగేంద్ర వారి కుటుంబ సభ్యులు 14 మంది నంద్యాల మున్సిపల్ కలుషిత వాటర్ తాగి వాంతులు,విరోచనాలు కావడంతో వారికి సీరియస్ అయ్యి స్థానిక ఉదయానంద హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న వారిని నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ పరామర్శించి, డాక్టర్లను అడిగి వారి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నంద్యాల మున్సిపల్ కమిషనర్,నంద్యాల మున్సిపల్ చైర్ పర్సన్,నంద్యాల ఎమ్మెల్యే ఈ సంఘటనకు బాధ్యత వహించాలని వారికి వైద్యం ఖర్చులు వారే చెల్లించాలని భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా చూసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## క్రీడలకు సింగరేణి అధిక ప్రాధాన్యం:




ఆర్జీ-3 జీ.ఎం పెద్దపల్లి:రామగిరిబి(జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్) సింగరేణి సంస్థ క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇస్తుందని ఆర్జీ-3 జీ. ఎం శ్రీ ఎన్. సుధాకర రావు అన్నారు. రామగుండం - 3%ఒ% అడ్రి యాల ప్రాజెక్ట్ ఏరియా లోని వర్క్ పీపుల్ స్పోర్ట్స్ %ఒ% గేమ్స్ అసోసియేషన్ అధ్వర్యంలో 2022-23 ఆర్థిక సంవ్సరానికి గాను ఏరియా స్థాయి లో నిర్వహించిన వివిధ క్రీడలలో విజేతలు గా నిలిచి రీజియన్ స్థాయి క్రీడలలో పాల్గొన్న వివిధ గనులు, విభాగాలకు చెందిన క్రీడా కారులకు మంగళ వారం జీ.ఎం కార్యాలయ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమం లో క్రీడా దుస్తులను ఆర్జీ -3 జీ.ఎం శ్రీ ఎన్. సుధాకర రావు పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ క్రీడాకారులకు కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని, కోల్ ఇండియా స్థాయిలో రాణించి సంస్థ పేరును ఉన్నత స్థాయిలో నిలపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎ.ఐ. టి. యు.సి బ్రాంచ్ సెక్రటరీ ఎం. ఆర్.సి. రెడ్డి, ఐ.ఎన్.టి.యు.సి ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి, ఏరియా అధికారుల సంఘం అధ్యక్షుడు సి.హెచ్.వెంకట రమణ, ఎస్.వో.టు. జీ.ఎం జి. రఘు పతి, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, డి. వై.పి.ఎం గుర్రం శ్రీహరి, స్పోర్ట్స్ గౌరవ కార్యదర్శి వి.సునీల్ ప్రసాద్, స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ బి.వెంకటేశ్వర్లు లతో పాటు ఇతర అధికారులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ కి మంత్రి పొన్నం ప్రభాకర్ కౌంటర్

కరీంనగర్:(జనవహిణి బ్యూరో భానుబాబు)




బండి సంజయ్ రాజకీయ డ్రామాలకు తెరలెపారు..నిన్న ఎన్నికల ప్రచార సందర్భంగా నేను బండి సంజయ్ ని ప్రశ్నించాను..5 సంవత్సరాల పదవి కాలంలో బండి సంజయ్ కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రజలకు ఎం చేసారని ప్రశ్నించాను..శ్రీరాముని పేరు మీద ఓట్ల ఆడడం కాదు మీరు నిజంగా నియోజకవర్గ ప్రజలకు ఏం చేశారో చెప్పాలి..నేను ఎన్నడూ ఆనంటువంటి మాటలను రాముడి పట్టుక గురించి అక్షింతల గురించి మాట్లాడి..నా తల్లి జన్మకు సంబంధించిన మాటలు బండి మాట్లాడుతున్నారు.. ఇది ఎంత వరకు సమంజసం సభ్య సమాజాన్ని కొరుతున్న..జన్మనిచ్చిన తల్లి నా తల్లి అయిన..ఇంకా ఎవరి తల్లి అయిన తల్లి..రాజకీయంగా అడిగిన ప్రశ్న అభివృద్ధికి సంబంధించినది అయితే ..అతడు మాట్లాడిన మాట నా తల్లి జన్మకు సంబందించిన మాట..సమాజం గమనించాలి..రాజకీయంగా డ్రామాలు చేస్తూయాత్ర ని కొనసాగిస్తున్నాడు..అతని యాత్ర కి ప్రచారం రావాలని అడ్డుకున్నట్టు కొత్త డ్రామాలకూరలెపారు ..మేము మీ యాత్రలు అడ్డుకోవడం లేదు..ప్రజా స్వామ్యంలో యాత్ర చేసే హక్కు ఉంది..మీరు మాట్లాడిన మాటలపై చట్టరిత్య చర్యలు తీసుకోవాలని అంటున్నారు..ప్రజలే మనకు చట్టం ప్రహాస్వామ్యమే మనకు చట్టం..ఈ ప్రజల ముందు నేను అడుగుతున్న..నా తల్లి జన్మ గురించి మాట్లాడుతున్న అతని పట్ల ఒకసారి ఆలోచన చేయండి..భార్య కి మంగళ సూత్రం కడతారు..అటువంటి మంగళ సూత్రం అమ్మి ఎన్నికల్లో గెలిచిన అనే వ్యక్తి బండి సంజయ్ శ్రీ రాముడు అంటే ఎంత గౌరవం..ఆనాడు ఆయోధ్య రాముడిగా సీతమ్మ కోసం పడ్డ కష్టం తండ్రి మాటకు కట్టుబడి విలువిచ్చి పరిస్థితి గురించి మాట్లాడే వీళ్ళు..నా తల్లి జన్మ గురించి మాట్లాడితే ఎం రాజకీయం..భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కేంద్ర నాయకత్వం ఆలోచించాలి..వాళ్ళని అడుగుతున్న ఇటువంటి నాయకునికి డ్రామాలకు సమర్థిస్తున్నారా..?బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడుని అడుగుతున్న ఈ జిల్లాకి సంబంధించిన బీజేపీ నాయకులను అడుగుతున్న..ఈ నియోజకవర్గానికి సంబంధించి ఐదేళ్లలో మీరేం చేశారు నేను ఎంపీగా ఉన్నప్పుడు నేనేం చేశాను ప్రజలు గమనించాలి..మీరు నియోజకవర్గాల్లో ఏం చేయలేదని ప్రజల్లో తిరుగుబాటు వస్తుందని ఓడిపోతానే భయంతో ఇటువంటి ప్రస్తావన తీసుకొస్తున్నారు ఈ మాట ఆనాడు కెసిఆర్ హిందుగాల్లు బొందుగాళ్ళు అంటే రాజకీయంగా ఎన్నికల్లో ఏవిధంగా వాడుకున్నావొ..తల్లి మాట నీ సమాధికి కారణం కాబోతుంది బండి సంజయ్.. జాగ్రత్త..మేము హింసావాదులం కాదుశవం మీద పేలాలు ఏరుకునే రకం కాదు యాత్ర చేసుకో ఏమైనా చేసుకో..మేము కాంగ్రెస్ పార్టీ వాళ్ళం.. మేము యాత్రకి అడ్డుపడతలేం నాలుక ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడు బండి సంజయ్..

## బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలకు బహిరంగ క్షమాపణ చెప్పాలి




### జడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్.

కరీంనగర్:(జనవహిణి బ్యూరో భానుబాబు)

చిగురుమామిడి ఫిబ్రవరి 27,2024:ఎంపీ బండి సంజయ్ మంత్రి పొన్నం ప్రభాకర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలపై బహిరంగ క్షమాపణ చెప్పాలని జడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్ డిమాండ్ చేశారు. బండి సంజయ్ వాక్యలపై కాంగ్రెస్ శ్రేణులతో కలిసి చిగురుమామిడి పోలీసులకు ఫిర్యాదు చేశారు. రాష్ట్ర రవాణా, బిసీ సంక్షేమ శాఖల మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ మాట్లాడని అబద్ధపు వాక్యలను ఆపాదించి మంత్రి గారి పట్ల నీచమైన వ్యాఖ్యలు చేయడం హేయమైన చర్యయని, సభ్య సమాజం తలదించుకునేదని జడ్పీటీసీ దుయ్య బట్టారు. మంగళవారం రోజు చిగురుమామిడి మండల కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు బండి సంజయ్ దిష్టిబొమ్మ దగ్దం చేశారు. జడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్ మాట్లాడుతూ పొన్నం ప్రభాకర్ గారిపై, వారి తల్లిపై చేసిన వ్యాఖ్యలు హర్షించదగేవి కావని ఆయన అన్నారు. బండి సంజయ్ కు అభివృద్ధి పట్ల ఆలోచన లేదని, గత 5 సంవత్సరాలలో ఏనాడు కనీసం ఒక్కసారి జడ్పీ సమావేశానికి హాజరు కాలేదన్నారు. పార్లమెంట్ ఎన్నికలస్తున్నాయని అధికార దాహంతో మతాన్ని అడ్డుపెట్టుకుంటున్నారన్నారు. గల్లీ నుండి ఢిల్లీకి పోయిన గాని తన స్థాయి మారలేదన్నారు. విధాన పరమైన, పరిపాలన పట్ల సరైన అవగాహన పెంచుకోవాలనీ హితవు పలికారు. పొన్నం ప్రభాకర్ విలువలతో కూడిన వ్యక్తిత్వమని, హిందూ ఆచార సాంప్రదాయాలను గౌరవిస్తారని అన్నారు. బండి సంజయ్ కి సనాతన ధర్మం పట్ల అవగాహన లేదని, కన్న తల్లిని గౌరవించలేని కుసంస్కార వంతులన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో వ్యక్తిగత విమర్శలు చేస్తే తెలంగాణ సమాజం సహించబోదని, తెలంగాణ పల్లెలల్లో తిరగనీయబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి చిటుమల్ల రవీందర్, డిసిసి అధికారప్రతినిధి దాసరి ప్రవీణ్ కుమార్ నేత, మండల ప్రధానకార్యదర్శి పూల లచ్చిరెడ్డి, చిగురుమామిడి రామంచ గ్రామ శాఖల అధ్యక్షులు వంగ కనకయ్య, వంటకాల సంపత్ రెడ్డి, నాయకులు కవ్వంపల్లి సంజీవ్, పోటు మల్లారెడ్డి, బెజ్జంకి అంజయ్య, పెసరి శ్రీనివాస్, చెల్పూరి విష్ణుమాచారి, పోలు శ్రీనివాస్, బోయిని వంశీకృష్ణ, పన్యాల జగన్ రెడ్డి, దొడ్ల రమణా రెడ్డి, కొత్తపల్లి సత్యనారాయణ, అనువోజు బాలకృష్ణ చారి, దోమ తిరుపతి రెడ్డి, గుజ్జుల రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఐదేళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు : డీఎంహెచ్వో డాక్టర్.జి.వెంకటరమణ.




నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 27. జనవాహిణి న్యూస్. పిల్లల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా మార్చి 3వ తేదీ నుంచి మూడు రోజులపాటు జిల్లాలో పల్స్ పోలియో నిర్వహిస్తున్నట్లు డీఎంహెచ్వో డాక్టర్.జి. వెంకటరమణ తెలిపారు. మూడు రోజుల పాటు జరిగే కార్యక్రమంలో జిల్లాలోని ఐదేళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయనున్నట్లు తెలిపారు. మొదటిరోజునే 90శాతం లక్ష్యాన్ని పూర్తి చేయాలని, మిగతా పిల్లలను గుర్తించి తదుపరి రెండు రోజుల్లో పోలియో చుక్కలు వేయాలన్నారు. పోలియో కేంద్రాలతోపాటు రైల్వేస్టేషన్, బస్టాండ్లలో పోలియో చుక్కలు వేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో వైద్యులు, సూపర్వైజర్లు సిబ్బంది పాల్గొన్నారు.

జనవాహిణి
ప్రతిక్షణం ప్రజలపక్షం




# ముగ్గురు భామల క్రూ

బాలీవుడ్ భామలు టబు, కరీనా కపూర్ ఖాన్, నేషనల్ అవార్డు విన్నర్ కృతిసనన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'క్రూ'. 'లూటేస్' ఫేమ్ రాజేష్ కృష్ణన్ దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమాను ఏక్తాకపూర్, రియాకపూర్ నిర్మిస్తున్నారు. ఈ సినిమాను మార్చి 29న విడుదల చేయనున్నట్లు మేకర్స్ ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. ఇదిలావుంటే తాజాగా ఈ మూవీ నుంచి ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ ముగ్గురు ఎయిర్ హోస్టెస్ గెటప్‌లో కనిపిస్తున్నారు. టబుతో ప్రమాదం అని, కరీనాను దొంగ అని, కృతి సనన్‌ను నకిలీ అని పోస్టర్స్‌కు క్యాప్షన్ ఇవ్వడం సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. ఎయిర్‌హోస్టెస్‌గా పనిచేస్తున్న ముగ్గురు మహిళల జీవితం ఆధారంగా రూపొందుతున్న చిత్రమిది. ఇక ఈ చిత్రంలో పంజాబీ యాక్టర్ దిల్జిత్ దోసాంజ్, కపిల్ శర్మ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# సరిపోదా శనివారం.. నాని ఫస్ట్ లుక్

నానిహీరోగా నటిస్తున్న చిత్రం 'సరిపోదా శనివారం' వివేక్ ఆత్రేయ దర్శకుడు. డి.వి.వి.ఎంటర్‌టైన్మెంట్స్ పతాకంపై డి.వి.వి. దానయ్య నిర్మిస్తున్నారు. శనివారం నాని పుట్టినరోజు సందర్భంగా ఈ చిత్రం ఫస్ట్ గ్లింప్స్‌ను విడుదల చేశారు. నానికి పుట్టినరోజు శుభాకాంక్షలు చెబుతూ నిర్మాణ సంస్థ సమయర్ల.. సమయర్ల అంటూ అందులో నాని సూర్య అనే పాత్రలో నటిస్తున్నారు. కోపాలు రకరకాలు. ఒక్కో మనిషిలో ఒక్కోలా ఉంటుంది. కాని ఆ కోపాన్ని క్రమబద్ధంగా, ఓ పద్ధతిగా వారంలో ఒక్కరోజు మాత్రమే చూపించే పిచ్చి నా కొడుకుని చూశారా? నేను చూశా... పేరు సూర్య... రోజు 'శనివారం' అంటే హీరో పాత్రను ప్రతినాయక పాత్ర పోషిస్తున్న ఎస్.జె.సూర్య పరిచయం చేశారు. గ్లింప్స్‌లో హీరో ఇంట్రడక్షన్ ఇచ్చిన తీరు బావుంది. నాని మాస్ లుక్‌లో ఆకట్టుకుంటున్నారు. ప్రియాంక అరుళ్ మోహన్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి జేక్స్ బిజాయ్ సంగీతం అందిస్తున్నారు. చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది.






# బికినీలో అదరగొట్టిన సమంత

టాలీవుడ్ అగ్ర హీరోయిన్ సమంత మరోసారి సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. తరుచూ తన రోటీన్ లైఫ్ ఫోటోలను అభిమానులతో పంచుకునే సమంత తాజాగా విడుదల చేసిన ఫోటోలు సామాజిక మాధ్యమాల్లో పెద్ద రచ్చనే రేపుతున్నాయి. ప్రస్తుతం మలేసియాలో ఓ గ్రాండ్ రిసార్ట్‌లో వేకేషన్ ఎంజాయ్ చేస్తున్న సమంత అక్కడ ఓ చిన్న పాండ్‌లో బికినీలో స్విమ్ చేస్తూ దిగిన ఫోటోలను తన ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు చేయగా క్షణాల్లోనే అవి వైరల్‌గా మారాయి. దీంతో చాలామంది హాలిడేస్ ఎంజాయ్ చేయండి అంటూ కామెంట్స్ పెడుతుండగా మరికొందరు సమంత ఏంటి విడాకుల తర్వాత రోజురోజుకు గ్లామర్ డోస్ పెంచుకుంటుంటూ నోళ్లు నొక్కుకుంటున్నారు. ఇదిలావుండగా అనారోగ్య సమస్యలతో ట్రీట్మెంట్ తీసుకున్న సమంత ప్రస్తుతం బయటి దేశాల్లో ఎక్కువగా గడుపుతూ విశ్రాంతి తీసుకుంటుంది. ఇక ఆమె తాజాగా నటించిన బాలీవుడ్ వెబ్ సిరీస్ సిటాడెల్ త్వరలో విడుదల కానుంది.



# టిల్లుస్క్వేర్‌లో అనుపమ అందాల ఆరబోత

స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ అనుపమ పరమేశ్వరన్ హీరోహీరోయిన్లుగా సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తోన్న చిత్రం 'టిల్లు స్క్వేర్' మల్లిక్‌రామ్ దర్శకుడు. శ్రీకర స్టూడియోస్ ఈ చిత్రాన్ని సమర్పిస్తోంది. ఈ సినిమా ఓటీటీ రైట్స్ రికార్డ్ ప్రైస్‌కు అమ్ముడుపోయినట్లుగా తెలుస్తోంది. నెట్‌ఫ్లిక్స్ సంస్థ ఈ సినిమా ఓటీటీ హక్కులను రూ. 35 కోట్లకు సొంతం చేసుకున్నట్లుగా టాలీవుడ్ వర్గాల్లో వార్తలు వినిపిస్తున్నాయి. ఇది నిజమైతే మాత్రం ఈ మధ్యకాలంలో ఏ యంగ్ హీరోకీ లేని రికార్డును సిద్ధు జొన్నలగడ్డ క్రియేట్ చేసినట్లే. ఎలా అంటే, ఈ మధ్య కాలంలో ఏ కుర్ర హీరో చిత్రానికీ ఈ రేంజ్‌లో హక్కులు అమ్ముడుపోలేదు. 'డీజే టిల్లు' సక్సెస్ తర్వాత వస్తున్న ఈ సీక్వెల్‌పై మంచి అంచనాలు అయితే ఉన్నాయి కానీ.. ఈ రేంజ్‌లో ఓటీటీ హక్కులు అమ్ముడవుతాయని మాత్రం ఎవరూ ఊహించి ఉండరు. అందుకు కారణం మాత్రం అనుపమ అందాలే అని చెప్పుకోవాలి. ఇప్పటి వరకు పక్కింటి అమ్మాయిలా కనిపించిన అనుపమ.. ఈ సినిమా విషయంలో మాత్రం ఓ రేంజ్‌లో రెచ్చిపోయి కనిపిస్తోంది. ప్రమోషన్ కోసం విడుదలైన ట్రైలర్‌లో ఈ విషయం స్పష్టంగా తెలిసిపోయింది. ట్రైలర్ తర్వాత ఈ సినిమా స్వరూపమే మారిపోయింది. అది ఇలా హక్కుల రూపంలో కనిపిస్తోంది. సిద్ధు జొన్నలగడ్డ కూడా తనదైన నటనతో మరోసారి సినిమాపై అంచనాలను పెంచేశారు. ట్రైలర్‌లో ఆయన చెప్పే ఒక్కో డైలాగ్.. కిర్రాక్ అన్నట్లుగా ఉంది. మొత్తంగా అయితే.. ఓటీటీ రైట్స్‌తో 'టిల్లు స్క్వేర్' మరోసారి వార్తల్లో వైరల్ అవుతోంది. మార్చి 29న ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. మరి ట్రైలర్‌తో ఇంత హీట్ పుట్టించిన అనుపమ.. సినిమాలో ఇంకేం చేసి ఉంటుందో తెలియాలంటే మాత్రం.. మార్చి 29 వరకు వెయిట్ చేయక తప్పదు.

## ఆపరేషన్ వాలంటైన్ విజయం కోసం వరుణ్ ఎదురుచూపు

విజయం కోసం పరితపిస్తున్న యువనటుల్లో మెగా కుటుంబం నుండి వచ్చిన వరుణ్ తేజ్ ఒకరు. వరుణ్ కి ఒక మంచి బ్రేక్ వచ్చి చాలా సంవత్సరాలు అయింది. ఇతను క్రితం చేసిన 'గద్దలకొండ గణేష్' అనే సినిమా పరవాలేదు బాగానే ఆడింది అని అన్నారు, అంటే ఆ తరువాత వరుణ్ కొన్ని సినిమాలు చేసినా విజయం మాత్రం వరించలేదు. ఆ సినిమా తరువాత పాండెమిక్ రావటం, కొంచెం విరామం తీసుకోవటం జరిగింది. 'గద్దలకొండ గణేష్' చేసిన మూడేళ్ళ తరువాత 'ఘని' అని బాక్సింగ్ నేపథ్యంలో వచ్చిన సినిమా చేశారు, కానీ అది తీవ్ర నిరాశ మిగిల్చింది. విడుదలైన రెండో రోజుకే ఆ సినిమాని కొన్ని థియేటర్ల నుండి తీసేసారు. ఆ తరువాత వరుణ్ ఎక్కువ సినిమాలు ఒప్పుకోలేదు అనే చెప్పాలి. ఆ తరువాత వచ్చిన 'ఎఫ్ 3' తన ముందు వచ్చిన 'ఎఫ్ 2' కి సీక్వెల్ గా వచ్చింది. ఇందులో వెంకటేష్ ఇంకో కథానాయకుడిగా చేశారు, కానీ ఈ సినిమా ముందటి సినిమా అంత విజయం సాధించలేదనే చెప్పాలి.